శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:44 సూర్యాస్తమయం - సా. 6:15 తిథిజి షష్ఠి ఉ. 7:33ం వరకు సంస్కృత వారం భౌమ వాసరః నక్షత్రం చిత్తా ఉ. 7:30 వరకు తరువాత స్వాతి యోగం గండ ఉ. 9:47 వరకు కరణం గరజి సా. 6:13 వరకు వనిజ ఉ. 7:33ం వరకు వర్జ్యం మ. 1:54 నుండి మ. 3:42 వరకు దుర్ముహూర్తం ఉ. 9:02 నుండి ఉ. 9:48 వరకు రా. 11:14 నుండి రా. 12:04 వరకు రాహుకాలం మ. 3:22 నుండి సా. 4:49 వరకు యమగండం ఉ. 9:37 నుండి ఉ. 11:03 వరకు గుళికాకాలం మ. 12:30 నుండి మ. 1:56 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:08 నుండి తె. 5:56 వరకు అమృత ఘడియలు రా. 1:04 నుండి రా. 2:52 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ -కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

మంగళవారం | 18-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com




అదీ నాకు దక్కిన అదృష్టం

మీనాక్షి చౌదరి

సినీ కబుర్లు





2

# భారత్ చేరుకున్న ఖతార్ ఎమిర్..

## ఘన స్వాగతం పలికిన ప్రధాని మోడీ

- ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థాని భారత పర్యటన
- ఢిల్లీలో ఎమిర్‌కు ప్రధాని మోడీ, మంత్రి జైశంకర్ ఘన స్వాగతం
- ఇరు దేశాల మధ్య భాగస్వామ్య బంధాన్ని బలోపేతం చేసే పర్యటన
- మంగళవారం మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ
- 2015 తర్వాత ఇది రెండో అధికారిక భారత్ పర్యటన
- ఖతార్ భారత్‌కు అతిపెద్ద గ్యాస్ సరఫరాదారు
- 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం18.77 బిలియన్
- 8 లక్షల మంది భారతీయులు ఖతార్‌లో నివాసం
- ద్వైపాక్షిక సంబంధాల పెంపు, అవగాహన ఒప్పందాలపై చర్చ



# సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు రాకూడదు

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ప్రాజెక్టుల కింద సాగు పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సూచన
- ఎండలు పెరిగే పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- నీటి నిల్వలు, వినియోగం, సాగునీటి పరిస్థితిపై అధికారులతో సమీక్ష
- నీటి వినియోగాన్ని సమర్థంగా ప్లాన్ చేయాలని అధికారులకు సూచన
- సాగునీటి, తాగునీటి కష్టాలు తలెత్తకుండా కలెక్టర్ల ప్రత్యేక చర్యలు
- ప్రాజెక్టులు, కాల్వలు, నీటి విడుదలను కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచన
- నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి కృష్ణా జలాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి
- ఏపీ నిర్ణీత కోటా కంటే ఎక్కువ నీటిని తరలించకుండా కట్టడి చేయాలి
- టెలిమెట్రీ విధానం ద్వారా నీటి విడుదలపై నిఘా పెంచాలని ఆదేశం



**రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.**

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 17 : క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగునీటి విడుదలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు, విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాల వారిగా అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. (మిగతా 2 వ పేజీలో)




చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా స్టార్ దూరం!?

ఆట



వరుస నష్టాలకు బ్రేక్.. లాభాల్లోకి మార్కెట్లు

బిజినెస్


# తెలంగాణ సమగ్ర వివరాలతో అట్లాస్ బుక్

- రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రూపొందింపు
- అన్ని శాఖల పురోగతిపై సమగ్ర సమాచారం పొందుపరిచిన అట్లాస్
- పర్ క్యాపిటా ఆదాయంలో తెలంగాణ దేశంలో మూడో స్థానం
- ఆరోగ్యశ్రీ కింద 5 లక్షల నుంచి 10 లక్షల వరకు హెల్త్ కవరేజ్
- 2023-24లో 3,55,494 మంది ప్రయోజనం పొందారు
- టెక్నాలజీ ఇంటిగ్రేషన్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ పై ప్రత్యేక దృష్టి
- రైతులకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి పథకాలు
- విద్య, ఆరోగ్యం, పరిశ్రమల్లో అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 17 : తెలంగాణ సమగ్ర వివరాలతో అన్ని శాఖల పురోగతికి సంబంధించిన వివరాలతో రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ స్టేట్ స్టాటటికల్ అబ్ స్ట్రాక్ట్ (అట్లాస్ ) పుస్తకాన్ని సచివాలయంలో సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో అన్ని శాఖలకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని పొందుపర్చారు. కీలక రంగాల్లో గణనీయమైన మార్పుల నమోదు, ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో తీసుకున్న నిర్ణయాలతో ఆయా శాఖల్లో గణనీయమైన పురోగతిని సాధించాయి.

### పర్ క్యాపిటాలో మూడో స్థానం

తెలంగాణలో 2014-15 నుంచి 2023 -24 వరకు యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (ఏఏజీఆర్) చూస్తే 14శాతంతో (మిగతా 2 వ పేజీలో)



2

# రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'..

- టీచర్ ఎమ్మెల్సీ సమావేశంలో బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందో, కూలిపోతుందో తెలియని పరిస్థితి
- మంత్రులు ప్రతి పనికి 15% కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపణ
- ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు, రెండో పీఆర్సీ బాకీ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీ, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు బాకీ
- బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శ

# బీజేపీకి ఆ హక్కు లేదు

- ప్రధాని మోడీ కులంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేతల వ్యతిరేక స్పందన
- రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటంటూ బండి సంజయ్, కిషన్ రెడ్డి విమర్శ
- రాహుల్ తల్లి క్రిస్టియన్, తండ్రి ముస్లిం అయితే ఆయనది ఏ కులం అని ప్రశ్న
- బీజేపీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నేతలు
- రాహుల్ గాంధీ గురించే మాట్లాడే హక్కు బీజేపీకి లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య
- మత ప్రాతిపదికన ప్రజలను విడదీసే విధానం కాంగ్రెస్‌లో లేదని స్పష్టం
- ఓసీలకు 10% రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను మోసం చేస్తున్న బీజేపీపై మండిపాటు
- దేశవ్యాప్తంగా కులగణనను తప్పుదారి పట్టించేందుకే రాహుల్ మతం అంశాం తెరపైకి



2

# కొత్త రేషన్‌కార్డుల జారీ ఆపొద్దు

- కొత్త రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం
- కార్డుల జారీ వెంటనే ప్రారంభం
- ఎంఈసీ ఎన్నికల కోడ్ అమలుతో కార్డుల జారీ నిలిపివేయడం
- కోడ్ లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని ఆదేశం
- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని స్పష్టం
- మళ్లీ దరఖాస్తులు చేసిన కుటుంబాలకు అవగాహన కల్పించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 17 : కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఆలస్యం చేయకుండా కార్డులను వెంటనే జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అధికారులను ఆదేశాలు జారీ చేశారు.సోమవారం తెలంగాణ కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను సీఎం రేవంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా.. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారాయన. అయితే.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు ఉంది. అందుకే కార్డుల జారీ నిలిచిపోయింది. అయితే.. కోడ్ అమలు లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారాయన. అలాగే..అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ మరోసారి అధికారులకు స్పష్టం చేశారు. ఇక ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు.. మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా అవగాహన కల్పించాలని సూచించారాయన.

## రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'..

### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**ఈ-కబురు,కరీంనగర్**

ఫిబ్రవరి 17 : కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..మేధావులారా.. బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి' అంటూ బీజేపీ కేంద్రమంత్రి బండిసంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బీజేపీ మండలాధ్యక్షులతో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్‌రెడ్డి తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో తెలియని పరిస్థితి. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ మంత్రుల్లో, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది.కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి.2 లక్షల ఉద్యోగాల బాకీ.. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ. ప్రతి టీచర్లు సహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నాలుగు డీఏలు బాకీ. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ. ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీ.ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ. మేధావులారా..బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి.మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే. బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది. బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?' అని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.



## రాబోయే కాలం యూత్ కాంగ్రెస్ దే

- యూత్ కాంగ్రెస్ శిక్షణ తరగతుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్
- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఘట్టుపల్లిలో జరిగిన సమావేశం
- స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచన
- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తేనే భవిష్యత్తులో ఎదుగు అవకాశం

**ఈ-కబురు,రంగారెడ్డి**

ఫిబ్రవరి 17 : యూత్ కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని రాబోయే కాలం యూత్ కాంగ్రెస్ దేనాని బీసీ సంక్షేమ శాఖ మంత్రి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఘట్టుపల్లిలో కేసీఆర్ రిసార్ట్ లో జరుగుతున్న యూత్ కాంగ్రెస్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడు తూ...యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానికంగా ఉన్న ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉ ండాలన్నారు. సంస్థాగతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తనే ప్రజలు ఆశీర్వాదం ఇస్తారన్నా రు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలకు పోరా టం చేస్తనే భవిష్యత్తు ఉంటుందన్నారు. రాజకీయాల్లో ఓపికగా ఉంటనే పదవులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు చేశానన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం కాకుండా క్రమ శిక్షణతో పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇన్చార్జి కృష్ణ ఆలవారు, స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి, నాయకులు సురభి ద్వివేది, ఖలేఢ్, సీతారాం లంభ, పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర వివరాలతో అట్లాస్ బుక్

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ తలసరి ఆదాయంతో పోల్చినప్పుడు 8.7% వృద్ధి రేటును సాధించింది. ప్రస్తుతం 12.4 శాతంతో, జాతీయ తలసరి ఆదాయంలో 9 శాతం వృద్ధి రేటును సాధించి ఫర్ క్యాపిటాలో మూడో స్థానంలో కొనసాగుతుంది. 2023-24 జీఎస్ జీడీపీలో 7వ స్థానంలో కొనసాగుతుంది.

### వ్యవసాయ రంగంలో గణనీయమైన పెరుగుదల

వ్యవసాయ రంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. మన రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాలతో కలిపి కీలకంగా 4 ఉపరంగాలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా పంటలు, పశువులు, అటవీ లాగింగ్, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాలు ప్రధానమైనవి. దాదాపు 55% మందికి ఇదే ప్రధాన ఉపాధి వనరుగా ఉ ంది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల నిష్పత్తిని మనం చూస్తే ప్రస్తుత ధరలు స్థిరంగా మెరుగుపడ్డాయి. కాగా, 2014-15లో 16.3% నుంచి 2022-23లో 18.7% స్థూల విలువలో 155.7% పెరుగుదల నమోదైంది. 2023-24లో వరి ఉత్పత్తి 260.88 లక్షల టన్నులకు చేరుకుంది.మినుములు, పప్పుధాన్యాలు వరుసగా 30.33 లక్షల టన్నులు మరియు 3.61 లక్షల టన్నులను అందించాయి. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 207.93 లక్షల టన్నులు గా ఉంది. రూ. 11,581.60 కోట్ల మాఫీతో పంట రుణాల మాఫీ పథకం ద్వారా 16,76,418 మంది రైతులు లబ్ధి పొందారు.

### పెరిగిన పప్పు ధాన్యాల ఉత్పత్తులు

2023-24లో పప్పుధాన్యాల మొత్తం ఉత్పత్తి



3.61 లక్షలు ఉండగా, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలు అత్యధికంగా 19.81%, 14.04%తో రాష్ట్ర ఉత్పత్తులకు సమానంగా ఉన్నాయి. ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తుల్లో ( తృణధాన్యాలు, మిల్లెట్స్)లో 2023-24లో 207.93 లక్షల టన్నులు ఉండగా, నిజామాబాద్, నల్గొంగ జిల్లాల్లో అత్యధికంగా 7.96శాతం, 6.55 శాతంవృద్ధి ఈ రెండు జిల్లాల్లో నమోదైంది. వ్యవసాయ రంగం వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. రైతుల ఆదాయాన్ని పెంచడం, రైతుల సామాజిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు విధానపరమైన కార్యక్రమాలను తీసుకొచ్చింది. ప్రధానంగా సాగునీటి పారుదల వ్యవస్థ, ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి, మార్కెట్ యాక్సెస్, రైతు బీమా పథకాలులాంటివి ఎన్నో ఉన్నాయి.

### ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుసాధించాలంటే ఆరోగ్య రంగం ఎంతో ముఖ్యమైంది. ప్రజారోగ్యం పై సమగ్రంగా దృష్టి సారించడంతో పాటు అందరికీ అందుబాటులోకి నాణ్యమైన వైద్యం, టెక్నాలజీ ఇంటిగ్రేషన్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, మహిళల, పిల్లల పోషకాహార స్థితిపై ప్రధానంగా శ్రద్ధ వహిస్తుంది. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించేదుకు ఆరోగ్యశ్రీ లాంటి కార్యక్రమాలను తీసుకొచ్చింది. ఒక్కో కుటుంబానికి 5 లక్షల నుంచి 10 లక్షల హెల్త్ కవరేజ్ ను అందిస్తుంది. ఈ పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు 3,55,494 మంది వ్యక్తులు ప్రయోజనం పొందారు. అన్ని రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో పాటు వినూత్న కార్యక్రమాలు తీసుకొస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో తీసుకెళ్తుంది. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ప్లానింగ్ డైరెక్టర్ షేక్ మీరా తదితరులు ఉన్నారు.



## భారత్ చేరుకున్న ఖతార్ ఎమిర్..

**ఈ-కబురు,ఢిల్లీ**

ఫిబ్రవరి 17 : రెండు రోజుల పర్యటన నిమిత్తం ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థాని భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికారు. మోడీతో పాటు విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా ఉన్నారు. తమీమ్ ఇండియా పర్యటన ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు రోజుల పాటు తమీమ్ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మంగళవారం ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కానున్నారు. మోడీ ఆహ్వానం మేరకు ఖతార్ ఎమిర్ పర్యటన జరుగుతోంది. ఆయన భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది రెండో సారి కావడం గమనార్హం. గతంలో 2015 మార్చిలోనూ భారత్‌ను సందర్శించారు.కాగా, ఖతార్ భారత్‌కు అతిపెద్ద గ్యాస్ సరఫరా దారుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖతార్‌తో ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 18.77 బిలియన్లుగా ఉంది. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయి. మోడీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించే అనేక అంశాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. అంతేగాక రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందాలు కూడా జరగనున్నట్టు సమాచారం. ఖతార్‌లో దాదాపు 8 లక్షల మంది భారతీయ పౌరులు ఉన్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్ సైతం గతంలో అనేక సార్లు ఖతార్‌ను సందర్శించారు.



## సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు రాకూడదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిర్ణీత కోటా కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.

టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## బీజేపీకి ఆ హక్కు లేదు

**ఈ-కబురు,గోదావరిఖని**



ఫిబ్రవరి 17 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ కులంపై చేసిన వ్యాఖ్యలపై ప్రతిగా బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటంటూ మండిపడుతున్నారు ఆదివారం బీజేపీ కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి.. రాహుల్ గాంధీ తల్లి, తండ్రీ ఒకరు క్రిస్టియన్, మరొకరు ముస్లిం అయితే ప్రస్తుతం ఆయనది ఏ కులం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీ నాయకుల మాటలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాహుల్ గాంధీ గురించే మాట్లాడే హక్కు బీజేపీ వారికి లేదని అన్నారు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు. దేశప్రజలు అంతా రాహుల్ దృష్టిలో, కాంగ్రెస్ దృష్టిలో ఒకటే అని, మత ప్రాతిపదికన ప్రజలను కాంగ్రెస్ విడదీసి చూడదని అన్నారు. ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీలను మోసం చేస్తున్న బీజేపీ నాయకులకు.. బీసీల హక్కులు ఎందుకు గుర్తు రావడం లేదన్నారు. విషరాజకీయాలు చేస్తున్న బిజేపీకి హిందువుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కులగణనపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని.. దేశవ్యాప్త కులగణన విషయాన్ని పక్కదారి పట్టించేందుకే రాహుల్ గాంధీ మతం తెర మీదకి తీసుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని ఆయన స్పష్టం చేశారు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడిని పిలుస్తాం

## ట్రంప్ కీలక ప్రకటన

**ఈ-కబురు,వాషింగ్టన్:**

ఫిబ్రవరి 17 : రష్యా,ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి సంబంధించి తాము జరిపే చర్చల్లో రష్యాతో పాటు ఉక్రెయిన్‌ను భాగస్వామిని చేస్తామని చెప్పారు. ఆదివారం(ఫిబ్రవరి16) ఫ్లోరిడాలో జరిగిన డేటోనా 500 కార్ రేసులకు విచ్చేసిన సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడారు.అయితే ఈ వారం సౌదీ అరేబియాలో జరిగే చర్చలకు జెలెన్‌స్కీ లేదా ఆయన ప్రతినిధులు హాజరవుతారా అన్నదానిపై ట్రంప్ క్లారిటీ ఇవ్వలేదు. గత వారం రష్యా,ఉక్రెయిన్ యుద్ధంపై ట్రంప్ ఫోన్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సుదీర్ఘచర్చలు జరిపారు.దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ వార్తా సంస్థ ఇంటర్వ్యూలో స్పందించారు.రష్యాతో జరిపే చర్చల్లో అమెరికా తమను కూడా భాగస్వామిని చేస్తే బాగుండేదన్నారు. అమెరికా మద్దతు లేకుండా తాము రష్యాను ఎదుర్కోలేమని, తాము ఎక్కువ కాలం జీవించలేమని సంచలన వ్యాఖ్యలు చేశారు. పుతిన్ కేవలం యుద్ధానికి విరామం ఇచ్చి ఇంకా శక్తి కూడగట్టుకుంటున్నారని చెప్పారు. యూరప్‌కు ఎప్పటికైనా రష్యాతో ముప్పు పొంచి ఉందని జెలెన్‌స్కీ హెచ్చరించారు. కాగా, గత అమెరికా అధ్యక్షుడు బైడెన్ హయాంలో రష్యాతో యుద్ధం చేయడానికిగాను ఉక్రెయిన్‌కు భారీ సాయం అందిన విషయం తెలిసిందే.



# అమెరికాలో వరదలు

## తీవ్రమైన మంచు, వణికిస్తున్న చలి

**ఈ-కబురు,లూయిస్‌విల్లే:**

ఫిబ్రవరి 17 : ప్రకృతి వైపరీత్యాలు అమెరి కాను వణికిస్తున్నాయి. ఆగ్నేయాన భారీ వర్షాలు, ప్రమాదకరమైన వరదలు అతలా కుతలం చేస్తుండగా ఈశాన్య ప్రాంతంలో తీవ్రంగా మంచు కురుస్తోంది. మైదాన ప్రాంతాల్లో చలి వణికిస్తోంది. కెంటకీలోని క్లే కౌంటీలో సంభవించిన వరదల్లో శనివారం ఒకరు ప్రాణాలు కోల్పోయారు. వరద హెచ్చరికల నేపథ్యంలో జాక్సన్‌లోని కెంటకీ రివర్ మెడికల్ సెంటర్‌ను మూసివేశారు. కెంటకీలో నివాస భవనాలు, కార్లు వరదల్లో చిక్కుకుపోగా వర్జీనియాలోని రోడ్లను బురద కమ్మేసింది. టెన్నెస్సీ, అర్కా న్సాస్‌లోనూ అధికారులు వరద ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. 10 దక్షిణాది రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. న్యూఇంగ్లండ్, న్యూయార్క్‌ల్లో చాలా ప్రాంతాలను భారీగా మంచు కప్పేసింది. నెబ్రాస్కా, అయోవా, విస్కాన్సిన్, మిషిగన్, డెన్వర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ 10 డిగ్రీలకు పడిపోయాయి. మొంటానా, డకోటా, మిన్నెసోటాల్లో మైనస్ 51 డిగ్రీల వరకు పడిపోయతాయని అధికారులు చెప్పారు.

## భద్రాచలం నుంచి అక్రమంగా

# ఇసుక తరలింపు

## ఖాజాగూడలో 60 లన్నుల ఇసుక స్వాధీనం, ఒకరి అరెస్ట్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 17 : ఎలాంటి బిల్లులు చెల్లించకుండా భద్రాచలం నుంచి ఇసుక తీసుకువచ్చి ఖాజాగుడలో నిల్వ ఉంచిన 60 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇనిస్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బంజారాహిల్స్ లో నివాసం ఉండే కాసాల సుమన్(31) ఖాజాగూడలో అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ ఇసుక డంప్ ను సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి రాయల్టీ చెల్లించకుండా ఇసుకను నిల్వ ఉంచారని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి అక్రమ మైనింగ్ ద్వారా లారీల్లో వచ్చిన ఇసుకను కొనుగోలు చేసి ఖాజాగుడలో నిల్వ ఉంచారు. ఆక్రమ మైనింగ్ లపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని భావించిన నేపథ్యంలో పలు జిల్లాల్లో ఇసుక నిల్వలపై దాడులు చేస్తున్నారు. నిందితుడు సుమన్ ను అరెస్ట్ చేశారు. ఆక్రమ మైనింగ్ ఎక్కడ చేపడుతున్నారు, ఇసుకను ఎవరు సరఫరా చేశారనే కోణంలో విచారణ చేస్తున్నారు.

# ‘నియర్’ వెరీ డియర్

## పాతికేళ్ల క్రితం గ్రహశకలంపై దిగిన నాసా స్పేస్‌క్రాఫ్ట్

## ప్రస్తుతం భూమికేసి దూసుకొస్తున్న మరో గ్రహశకలం



**ఈ-కబురు,వాషింగ్టన్:**

ఫిబ్రవరి 17 : ‘నియర్’ అనుభవంతో దాన్ని అడ్డుకునే పనిలో నాసా సరిగ్గా 24 ఏళ్ల క్రితం భూమి నుంచి ప్రయోగించిన ఒక అంతరిక్ష నౌక అనూహ్యంగా ఒక గ్రహశకలంపై దిగింది. దానికి ఆ సామర్థ్యం ఏమాత్రమూ లేకపోయినా రాతితో కూడిన నేలపై అతి సున్నితంగా లాండైంది. అన్ని ప్రతికూలతలను తట్టుకుంటూ అక్కడి నుంచి రెండు వారాల నిక్షేపంగా పనిచేసింది. సదరు అస్టరాయిడ్‌కు సంబంధించిన విలువైన డేటాను భూమికి చేరవేసింది. గ్రహంపై కాకుండా ఓ గ్రహశకలంపై కాలుమోపిన తొలి స్పేస్‌క్రాఫ్ట్‌గా చరిత్ర సృష్టించింది.

ఇదంతా అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా అప్పట్లో ప్రయోగించిన నియర్ ఎర్త్ అస్టరాయిడ్ రెండీవ్ (నియర్) స్పేస్‌క్రాఫ్ట్ గురించే. ‘2024 వైఆర్4’ అనే గ్రహశకలం భూమి వైపుగా శరవేగంగా దూసుకొస్తున్న నేపథ్యంలో నాసా సైంటిస్టులు నాటి నియర్ ఘనతను మరోసారి గుర్తు చేసుకుంటున్నారు. వైఆర్4 భూమిని ఢీకొనే అవకాశాలు 2 శాతం దాకా ఉన్నట్టు వారు అంచనా వేస్తున్నారు. ఇది బహుశా 2032లో జరిగే చాన్సుందట. భూమికేసి రాకుండా దాన్ని దారి మళ్లించాలని భావిస్తున్నారు. ఆ ప్రయత్నాల్లో నాడు ‘నియర్’ అందించిన వివరాలు ఎంతగానో ఉపయోగపడవచ్చని చెబుతున్నారు.

**అలా జరిగింది...**

భూమికి 35.5 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న ‘433 ఏరోస్’ అనే ఎస్%-%క్లాస్ గ్రహశకలం లక్షణాలు, అందులోని ఖనిజాలు, అయస్కాంత క్షేత్రం తదితరాలను అధ్యయనం చేయాలని నాసా భావించింది. దాని చుట్టూ కక్ష్యలో పరిభ్రమించే లక్ష్యంతో నియర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను 1996 ఫిబ్రవరి 17న ప్రయోగించింది. అంతరిక్షంలో వెళ్లిన ఏడాదికి అది అస్టరాయిడ్ ఉపరితలానికి 1,200 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది.అక్కణ్నుంచి మరింత ముందుకెళ్లి ఏరోస్ చుట్టూ కక్షలోకి తిరగాల్సి ఉండగా నియర్ జాతకమే తిరగబడింది. 1998 డిసెంబర్ 20న సాంకేతిక లోపం తలెత్తింది. ఇంజన్ బర్న్ కారణంగా నియర్ అనుకున్నట్లుగా పనిచేయలేని పరిస్థితి! దాంతో బ్యాకప్ ఇంధనం సాయంతో దాన్ని ఏకంగా అస్టరాయిడ్‌పైనే దించాలని నాసా నిర్ణయించింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా నియర్ 2001 ఫిబ్రవరి 12న ఏరోస్‌కు అత్యంత సమీపానికి చేరుకుంది. చివరికి నెమ్మదిగా ఏరోస్‌పై దిగి చరిత్ర సృష్టించింది. ఒక అంతరిక్ష నౌక గ్రహశకలాన్ని తాకడం అదే మొదటిసారి. అలా నియర్ కాస్తా సైంటిస్టులకు వెరీ డియర్‌గా మారిపోయింది.



## మీ వారసత్వానికి అర్హులుగా ఉండటానికి కృషి చేస్తా..

### కేటీఆర్ ఎమోషనల్ ట్వీట్

**ఈ-కబురు,హైదరాబాద్**

ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ‘ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యం. మీ వారసత్వానికి అర్హులుగా ఉండటానికి ప్రతీక్షణం కృషి చేస్తా’ అంటూ కేటీఆర్ ఎక్స్‌లో ఎమోషనల్ పోస్ట్ ట్వీట్ చేశారు.





## మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఆధ్వర్యంలో

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- స్పర్శ్ హౌస్ స్పైస్ లో రోగులకు పండ్లు పంపిణీ
- అంగన్వాడీ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో గల స్పర్శ్ హౌస్ స్పైస్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఖాజాగూడలోని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సాయిబాబా కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అంగన్వాడి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ది అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం మొదటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారని తెలిపారు. దేశంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. నేడు తెలంగాణ ప్రజలు కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించి మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టడం ఖాయమన్నారు. కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. కెసిఆర్ జన్మదిన వేడుకల్లో కొమిరిశెట్టి ఫౌండేషన్ సభ్యురాలు కొమిరిశెట్టి భావన, శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీశ్, అంజమ్మ, డాక్టర్ సుదర్శన్, నారాయణ, రమేష్ గౌడ్, బిక్షపతి, యాదగిరి, నరేష్ సింగ్, మధు, పరమేష్, అలీం, ఖాదర్ ఖాన్, మక్ బూల్, బాలమణి, మాధవి, తాహెర్, బురాన్, సయ్యద్ అజీజ్, అబ్దుల్ అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై యువకుడు ఆత్మహత్య



**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసగా మారి భారీగా డబ్బులు పోగొట్టుకున్న యువకుడిని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని తనువు చాలించాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరి జిల్లా మండపేట మండలం సైదిల్‌పేట్ ప్రాంతానికి చెందిన సిరిసి పల్లి మోహన్ అరవింద్‌కుమార్(22) కుటుంబంతో కలిసి మాదాపూర్ శిల్పా హిల్స్‌లో నివా సం ఉంటూ ఓ కంపెనీలో అఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అరవి ంద్‌కుమార్ గత కొంత కాలంగా ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ నాలుగు లక్షల వరకు డబ్బు లు పోగొట్టాడు. ఆదివారం రాత్రి కూడా ఆన్‌లైన్ గేమ్ ఆడి 60వేల రూపాయల వరకు డబ్బులు పోగొట్టు కున్నాడు. దీంతో అరవింద్‌ను అతని తల్లి మందలి ంచింది. మనస్థాపానికి గురైన అరవింద్ సోమవారం మధ్యా హ్నం ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహ త్య చేసుకున్నాడు.

సమాచారం అందు కున్న మాదాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అరవింద్ మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# వరుస నష్టాలకు బ్రేక్.. లాభాల్లోకి మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు తమ ప్రారంభ నష్టాలను తిప్పికొట్టి 8 రోజుల వరుస నష్టాలకు ముగింపు పలికాయి, సోమవారం సానుకూలంగా స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 57.65 పాయింట్లు లేదా మునుపటి ముగింపుతో పోలిస్తే 0.08 శాతం పెరిగి 75,996.86 వద్ద ముగిసింది. దీని ఇంట్రా-డే కనిష్ట స్థాయి 75,294.76 నుండి దాదాపు 702.10 పాయింట్లు పెరిగింది. మునుపటి ఎనిమిది వరుస ట్రేడింగ్ సెషన్లలో బీఎస్ఈ సెన్సెక్స్ 3.4 శాతం లేదా 2,645 పాయింట్లు పడిపోయింది.

అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 30.25 పాయింట్లు లేదా 0.13 శాతం పెరిగి 22,959.50 వద్ద ముగిసింది. సోమవారం ఈ ఇండెక్స్ 22,974.20 నుండి 22,725.45 పరిధిలో ట్రేడయింది. నిఫ్టీ50లోని 50 కాంపోనెంట్ స్టాక్‌లలో 34 లాభాలతో ముగిశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్ 3.93 శాతం వరకు లాభాలను ఆర్జించాయి. మహీంద్రా %డ% మహీంద్రా, భారతి ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ ఎన్ఎస్ఈ నిఫ్టీ50లో అత్యధికంగా వెనుకబడిన వాటిలో ఉన్నాయి, 3.45 శాతం వరకు నష్టాలు సంభవించాయి.



ట్రేడింగ్ సెషన్ రెండవ భాగంలో విస్తృత మార్కెట్లు కూడా కోలుకున్నాయి, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 0.39 శాతం లాభాలతో స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.04 శాతం స్వల్ప లాభాలతో ముగిసింది. అయితే, మార్కెట్ విస్తృతి ప్రతికూలంగానే ఉంది. ఎన్ఎస్ఈలో ట్రేడవుతున్న 2,955 స్టాక్‌లలో 1,014 లాభాలతో ముగియగా, 1,871 స్టాక్‌లు క్షీణించాయి. 70 స్టాక్‌లు మాత్రం మారలేదు.

ఎన్ఎస్ఈలోని రంగాలలో, ఫార్మా, బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్, ఓఎంసీలు, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్స్ లాభాలతో ముగిశాయి. గ్లెన్‌మార్క్ ఫార్మా , అజంతా ఫార్మా నేతృత్వంలో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 1.27 శాతం లాభపడి ముగిసింది.

## ఈ వారం 2 ఐపీవోలు.. 10 లిస్టింగ్‌లు

ఈ వారం రెండు కొత్త ఐపీవోలు ప్రారంభం కానుండగా, మెయిన్‌బోర్డ్, ఎస్ఎంఈ విభాగంలో కలిపి 10 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్‌లో 17న అజాక్స్ ఇంజనీరింగ్, 19న హెక్సావేర్ టెక్నాలజీస్, 21న క్వాలిటీ పవర్ లిస్ట్ కానున్నాయి. ఎస్ఎంఈ కంపెనీ హెచ్‌పీ టెలికామ్ ఐపీవో 20న ప్రారంభం కానుంది.




ఒక్కో షేరు ధర రూ.108. ప్రమోటర్లే 34.28 కోట్ల షేర్లను ఆఫర్ చేస్తున్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, యూపీ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో యాపిల్ ఉత్పత్తులను ఈ సంస్థ పంపిణీ చేస్తుంటుంది. సివిల్ కన్‌స్ట్రక్షన్ కార్యకలాపాల్లోని బీజాసాన్ ఎక్స్‌ప్లోటెక్ అనే మరో ఎస్ఎంఈ ఐపీవో 21న మొదలు కానుంది. 34.24 లక్షల తాజా ఈక్విటీ షేర్ల జారీ రూపంలో కంపెనీ రూ.60 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

## సామాన్యులకు దూరమవుతున్న బంగారం!.. మళ్ళీ పెరిగిన ధరలు



బంగారం ధరలు మళ్ళీ దూసుకెళ్తున్నాయి. నేడు (సోమవారం) గరిష్టంగా రూ. 550 పెరిగింది. దీంతో పసిడి ధరలలో మార్పు జరిగింది. ఈ కథనంలో దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయి?.. పది గ్రాముల బంగారం రేటు ఎలా ఉందనే వివరాలను వివరంగా చూసేద్దాం.

హైదరాబాద్, విజయవాడలలో మాత్రమే కాకుండా గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు వంటి ప్రాంతాల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 79,400 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 86,620 వద్ద నిలిచాయి. నిన్న స్థిరంగా ఉన్న గోల్డ్ రేటు.. ఈ రోజు రూ. 500 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 550 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది.

చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 500, రూ. 550 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,400 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,620 వద్ద ఉంది. చెన్నైలో కూడా నిన్న పసిడి ధరలు స్థిరంగా ఉన్నాయి.

దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 79,550 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 86,770 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 500 , రూ. 550 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు ఎక్కువగానే ఉంది.

## ఎన్ఎక్స్200, ఎక్స్‌పల్స్ 200 4వీ ఏది బెస్ట్?

భారతదేశంలో ప్రముఖ టూ-వీలర్ తయారీ సంస్థ అయిన.. హోండా మోటార్‌సైకిల్ తన సీబీ200ఎక్స్ స్థానంలో 'ఎన్ఎక్స్200'ను లాంచ్ చేసింది. కంపెనీ దీనిని అడ్వెంచర్ టూరర్ అని పిలిచింది. ఈ బైక్ టూరింగ్ కోసం ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నప్పటికీ.. ఇది హీరో ఎక్స్‌పల్స్ 200 4%ఎ%కి ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది. ఈ రెండు బైకుల మధ్య వ్యత్యాసం ఏంటో ఇక్కడ చూద్దాం.



**ధర: హోండా ఎన్ఎక్స్200 ఒక వేరియంట్‌లో మాత్రమే రూ. 1.68 లక్షలకు అందుబాటులో ఉంది. కాగా హీరో ఎక్స్‌పల్స్ 200 4వీ స్టాండర్డ్, ప్రో, ప్రో డాకర్ ఎడిషన్ అనే మూడు వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధరలు రూ. 1.51 లక్షల నుంచి రూ. 1.67 లక్షల (అన్ని ధరలు ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది.**

ఫీచర్స్: హోండా ఎన్ఎక్స్200.. హీరో ఎక్స్‌పల్స్ 200 4వీ రెండూ కూడా బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన ఫుల్లీ డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్, ఎల్ఈడీ హెడ్‌లైట్, టెయిల్‌లైట్, టర్న్ ఇండికేటర్లు, %ఖాదీ% ఛార్జింగ్ పోర్ట్ వంటి వాటిని పొందుతాయి. ఎక్స్‌పల్స్ 200 4వీ



టర్న్-బై-టర్న్ నావిగేషన్ పొందుతుంది, ఎన్ఎక్స్200 ట్రాక్షన్ కంట్రోల్ పొందుతుంది.

హీరో ఎక్స్‌పల్స్ 200 4వీ, హోండా ఎన్ఎక్స్200 కంటే ఎత్తుగా, పొడవుగా, వెడల్పుగా ఉంటుంది. డిజైన్ కూడా భిన్నంగా ఉంటుంది. హోండా ముందు భాగంలో అప్‌సైడ్‌డౌన్ ఫోర్క్ పొందుతుంది. కానీ హీరో దాని సస్పెన్షన్ సెటప్ కోసం ఫుల్లీ అడ్జస్టబుల్ పొందుతుంది.

పవర్‌ట్రెయిన్: హీరో ఎక్స్‌పల్స్ 200 4వీ.. 199.6 సీసీ సింగిల్ సిలిండర్, ఆయిల్ - కూల్డ్ ఇంజిన్ కలిగి 8,500 %తీజూఎ% వద్ద 18.9 %దీప్ట్రజూ ఉ 6,500 తీజూఎ% వద్ద 17.35 %చీఎ% టార్క్ అందిస్తుంది. ఇది 5 స్పీడ్ గేర్బాక్స్ ఆప్షన్ పొందుతుంది. ఇక హోండా ఎన్ఎక్స్200 బైక్ 184.4 సీసీ సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్ ఇంజిన్ ద్వారా 17.03 %ఎప్ట్రజూ% పవర్, 15.9 %చీఎ% టార్క్ అందిస్తుంది.

## బీవైడీ సీలియన్ 7 వచ్చేసింది: ధర ఎంతో తెలుసా?

బీవైడీ కంపెనీ తన 'సీలియన్ 7' ఎలక్ట్రిక్ కారును ఇండియన్ మార్కెట్లో లాంచ్ చేసింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ కారు రెండు వేరియంట్లలో.. నాలుగు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. సరికొత్త బీవైడీ ఎలక్ట్రిక్ కారు గురించి మరిన్ని వివరాలు వివరంగా ఇక్కడ తెలుసుకుందాం.

దేశీయ విఫణిలో లాంచ్ అయిన కొత్త బీవైడీ సీలియన్ 7 కారు ప్రీమియం, పెర్ఫార్మెన్స్ అనే వేరియంట్లలో లభిస్తుంది. వాటి ధరలు వరుసగా.. రూ. 48.9 లక్షలు, రూ. 54.9 లక్షలు (ఎక్స్ షోరూమ్). జనవరి ప్రారంభంలోనే కంపెనీ ఆ కారు కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు మార్చి 7 నుంచి ప్రారంభమవుతాయి.

కొత్త డిజైన్ కలిగిన బీవైడీ సీలియన్.. క్రాస్ఓవర్ మాదిరిగా ఉంటుంది. ఇది వాలుగా ఉండే రూఫ్‌లైన్, అప్డేటెడ్ ఫ్రంట్ బంపర్ పొందుతుంది. హెడ్‌లైట్స్, టెయిల్ ల్యాంప్ వంటివన్నీ 'బీవైడీ సీల్'ను పోలి ఉంటుంది. ప్రీమియం వేరియంట్ 19 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, పెర్ఫార్మెన్స్ వేరియంట్ 20 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందుతుంది.

ఫీచర్స్ విషయానికి వస్తే.. బీవైడీ సీలియన్ ఈవీ 15.6 ఇంచెస్ రొటేటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ పొందుతుంది. ఇది కారు గురించి చాలా సమాచారం అందిస్తుంది. వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, కనెక్టెడ్ కార్ టెక్, మెమరీ ఫంక్షన్‌తో ఎలక్ట్రికల్‌గా అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఫ్లోటింగ్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, సన్‌షేడ్‌తో పనోరమిక్ గ్లాస్ రూఫ్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్ వంటి ఫీచర్స్ కూడా ఈ కారులో ఉన్నాయి.

బీవైడీ సీలియన్ 7 ఈవీ 82.56 కిలోవాట్ బ్యాటరీ పొందుతుంది. ప్రీమియం వేరియంట్ ఒక సింగిల్ ఛార్జితో 482 కిమీ రేంజ్ అందిస్తే.. పెర్ఫార్మెన్స్ వేరియంట్ 456 కిమీ రేంజ్ అందిస్తుంది. మొత్తం మీద ఈ రెండు కార్లు అత్యుత్తమ పనితీరును అందిస్తాయి. ఈ కారు 'వోల్వో సీ40 రీఛార్జ్'కు ప్రత్యర్థిగా ఉంటుంది.





# అదీ నాకు దక్కిన అదృష్టం

## - మీనాక్షి చౌదరి

**తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది.**

నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన గోట్ చిత్రంలో ఆయనకు జంటగా నటించే అవకాశం రావడం, అందులోనూ ఈమె పాత్ర ఒక పాట, రెండు మూడు సన్నివేశాలకే పరిమితమైనప్పటికీ గుర్తింపు మాత్రం బాగానే వచ్చింది. అయితే ఈ చిత్రం నటించడానికి అంగీకరించి తొందరపడ్డాను అనే అభిప్రాయాన్ని నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో వ్యక్తం చేయడం విశేషం.

ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది.

సినిమాల్లో చాలా ఏళ్లుగా అనుభవం ఉన్న చాలామందికి వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు ప్రస్తుతం లభించడం లేదని, అలాంటిది తన కెరీర్ ఆరంభ దశలోనే పలు వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. అన్నట్టు ఇటీవల గ్లామర్ విషయంలో ఈ అమ్మడు మోతాదును పెంచిందనే చెప్పాలి.

# ఓటీటీ డాకు మహారాజ్.. పోస్టర్‌పై వివాదం!



నందమూరి బాలకృష్ణ కొత్త ఏడాదిలో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలైన డాకు మహారాజ్ బాక్సాఫీస్ వద్ద రాణించింది. దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్లుగా నటించారు. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ఊర్వశి రౌతేలా ప్రత్యేక పాత్రలో మెరిసింది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్రలో మెప్పించారు.

**అయితే ప్రస్తుతం ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈనెల 21 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. ఈ మేరకు ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. అయితే నెట్‌ఫ్లిక్స్ రిలీజ్ చేసిన పోస్టర్ వల్లే వివాదం మొదలైంది. డాకు మహారాజ్‌లో కీలక పాత్ర పోషించిన ఊర్వశి రౌతేలా ఫోటో లేకపోవడంపై ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ మండిపడుతున్నారు. దబిడి దిబిడి సాంగ్‌లో అభిమానులను ఓ ఊపు ఊపేసిన ఊర్వశికి ఇచ్చే గుర్తింపు ఇదేనా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

డాకు మహారాజ్ పోస్టర్‌ను ఉద్దేశించి నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన భారతదేశపు మొదటి మహిళను పోస్టర్ నుంచి తీసేస్తారా అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేశాడు. ఊర్వశి రౌతేలా ఈ సినిమాలో ఉన్నారా?.. మరి పోస్టర్‌లో కనిపించడం లేదంటూ ఫన్నీగా కామెంట్ చేశాడు. దబిడి దిబిడి సాంగ్ డ్యాన్స్ చేస్తూ పోస్టర్ బయటికి వెళ్లిపోయిందంటూ మరో నెటిజన్ రాసుకొచ్చాడు. మొత్తానికి డాకు మహారాజ్ పోస్టర్‌లో బాలీవుడ్ భామ ఫోటో లేకపోవడం ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్లకు ఆగ్రహం తెప్పించింది.

# వంద కోట్ల తండేల్

నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదలైంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించిందని చిత్రబృందం ప్రకటించింది. "ఈ సినిమా కోసం నాగచైతన్య కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు.



విడుదలైన తొలి రోజే ఆన్‌లైన్‌లో పైరసీ వెర్షన్ రిలీజ్ కావడం, ఫిబ్రవరి వంటి ఆఫ్%-%సీజన్ రిలీజ్ కావడం వంటి అవాంతరాలను దాటుకుని కూడా 'తండేల్' మూవీ రూ. 100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. ఓవర్‌సీస్‌లోనూ వన్ మిలియన్ మార్క్‌ను చేరుకుంది. గీతా ఆర్ట్స్‌లో వన్నాఫ్ ది బిగ్గెస్ట్ హిట్స్‌గా నిలవడం సంతోషంగా ఉంది" అని మేకర్స్ పేర్కొన్నారు. ఇక నాగచైతన్య కెరీర్‌లో రూ. వంద కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించిన తొలి చిత్రంగా 'తండేల్' నిలిచింది.

# బ్యాక్ టు షూట్

'బ్యాక్ టు షూట్' అంటూ దాదాపు నెల రోజుల తర్వాత రష్మికా మందన్నా షూటింగ్ లొకేషన్లోకి అడుగుపెట్టారు. గత నెల జిమ్‌లో వర్కవుట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా ఆమె కాలికి గాయం అయిన విషయం తెలిసిందే. దాంతో కొన్ని వారాలు ఆమె షూటింగ్స్‌కి బ్రేక్ ఇచ్చారు. గాయం తగ్గిపోవడంతో షూట్‌కి రెడీ అయ్యారు.

సల్మాన్ ఖాన్ సరసన నటిస్తున్న హిందీ చిత్రం 'సికందర్'షూట్‌లోకి ఎంటర్ అయ్యారు. ఈ సినిమాకి సంబంధించి నైట్ షూట్ జరుగుతోంది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇక 'సికందర్' కాకుండా హిందీలో 'థామా', తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 'కుబేర', తెలుగు చిత్రం 'గర్ల్ ఫ్రెండ్' వంటివి రష్మిక సైన్ చేశారు. నెల రోజుల బ్రేక్ తీసుకున్నారు కాబట్టి ఇక ఈ చిత్రాల షూటింగ్‌తో బిజీగా ఉంటారు.





# తెలుగు సినిమా సెట్‌లో పదేపదే ఇబ్బంది పెట్టారు

## - శ్వేతా బసు ప్రసాద్

**కొత్త బంగారు లోకం సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన శ్వేతా బసు ప్రసాద్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఒక తెలుగు హీరో గురించి పలు వ్యాఖ్యలు చేసింది. మొదటి సినిమాతోనే యూత్‌కు బాగా దగ్గరైన ఈ బ్యూటీ అమాయకపు చూపుతో దగ్గరైంది. నిష్కల్మషమైన నవ్వుతో తొలి చిత్రంతోనే ఎంతోమంది గుండెలు కొల్లగొట్టింది హీరోయిన్. టాలీవుడ్‌లో ఫస్ట్ సినిమాతోనే కావాల్సినంత పాపులారిటీ వచ్చినప్పటికీ ఆ తర్వాత ఛాన్సులు పెద్దగా దక్కలేదు. సినిమాల ఎంపికలో తప్పటడుగులు వేసి వరుస ఫ్లాపులు కొనితెచ్చుకుంది.**

తర్వాత జీనియస్ సినిమాలో డిబిరి డిబిరి అనే ఐటం సాంగ్‌లోనూ ఆడిపాడింది. ఏడేళ్లపాటు తెలుగు తెరకు దూరమైన ఆమె 2018లో విజేతతో పలకరించింది. కానీ ఈ సినిమా కూడా ఆమెకు మంచి కమ్‌బ్యాక్ ఇవ్వలేకపోయింది. తను నటించిన 'ఊప్స్ అబ్ క్యా' వెబ్ సిరీస్ ఫిబ్రవరి 20న జియోహాట్‌స్టార్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె ఒక ఇంటర్వ్యూలో పాల్గొంది.

### ఆ హీరో తెలుగువాడే.. అయినా తెలుగు రాదు

నటి శ్వేతా బసు ప్రసాద్ ఒక తెలుగు సినిమా సెట్‌లో వేధింపులకు గురైనట్లు ఆమె గుర్తుచేసుకుంది. తాను ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉన్నాను. పలు ఛాన్స్‌లతో కెరీర్ పరంగా బాగానే ఉందని చెప్పింది. కానీ, ఒక సందర్భంలో మాత్రం చాలా ఇబ్బంది పడ్డానని ఆమె తెలిపింది. అది కూడా తెలుగు సినిమా సెట్‌లోనే అంటూ పేర్కొంది. 'నేను తెలుగులో ఒక హీరోతో సినిమా చేస్తున్న సమయంలో చాలా ఇబ్బంది పడ్డాను. నా హైట్ 5'2 ఉంటుంది. ఆయన మాత్రం సుమారు ఆరు అడుగులు ఉంటాడు. దీంతో అందరూ నన్ను హీరోతో పోలుస్తూ.. నేను ఎత్తు తక్కువగా ఉన్నానంటూ సెట్‌లో ప్రతిఒక్కరూ ఎగతాళి చేసేవారు. ఆయనేంటి అంత ఎత్తు ఉంటే.. ఈవిడేమో 5 అడుగులు మాత్రమే ఉందని కామెంట్లు చేసేవారు.

ఎన్నో రీటేక్‌లు తీసుకుంటాడు. తెలుగువాడే అయినప్పటికీ అతనికి భాష కూడా సరిగ్గా రాదు. తెలుగులో డైలాగ్స్ చెప్పలేకపోయేవాడు. అతని మాటలు సెట్స్‌లో ఎవరికీ అర్థం కావు. నేను చాలా కష్టపడి తెలుగు నేర్చుకుని డైలాగ్స్ చెప్పేదానిని. అయినప్పటికీ చాలామంది నా హైట్ గురించే కామెంట్ చేసేవాళ్లు. అతని భాష గురించి ఎవరూ పట్టించుకోరు. నా కంట్రోల్‌లో లేని హైట్ గురించి వాళ్లు కామెంట్ చేసినప్పుడు చాలా బాధ అనిపించేది.' అని ఆమె చెప్పింది. ఈ గొడవ అంతా ఏ సినిమాలో జరిగిందో ఆమె వెల్లడించలేదు.

**ఆమె కొత్త బంగారు లోకం (2008)లో తన తొలి చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. ఆపై రైడ్, కాస్కో, కలవర్ కింగ్, ప్రియుడు, జీనియస్ చిత్రాలలో ఆమె నటించింది. ఆమె చివరి తెలుగు చిత్రం విజేత (2016) అని తెలిసిందే. తెలుగు సినిమాతో పాటు హిందీ, తమిళ సినిమాల్లో కూడా శ్వేత మెప్పించింది.**

# చాహల్ భార్యకు భరణం రూ.60 కోట్లు!?

**టీమిండియా స్టార్ ప్లేయర్ యుజ్వేంద్ర చాహల్ తన కెరీర్‌తో పాటు.. తన వ్యక్తిగత జీవితంలోనూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. తన భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకునేందుకు సిద్ధమయ్యాడని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది.**

ఇటీవల కాలంలో చాహల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పోస్ట్‌లు సైతం ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కూడా చేశారు. చాహల్ అయితే ఏకంగా ఆమె ఫోటోలను కూడా డిలీట్ చేశాడు. దీంతో చాహల్-ధనశ్రీ జంట త్వరలోనే విడాకులు తీసుకోనున్నారని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.



## ధనశ్రీకి ....

ఈ క్రమంలో తాజాగా వారిద్దరి విడాకులకు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కెర కొడుతోంది. ధనశ్రీకి భరణంగా రూ.60 కోట్లు చెల్లించేందుకు చాహల్ సిద్ధమయ్యాడని ఆ వార్త సారాంశం. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా చాహల్ 2020లో కొరియోగ్రాఫర్ అయిన ధనశ్రీని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ జోడీ ఎప్పటికప్పుడు వీడియోలు, డ్యాన్స్ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసి అభిమానులను అలరించేవారు. కానీ ఇటీవల కాలంలో ఎవరి జీవితం వారిదే అన్నట్లు ముందుకు వెళ్తున్నారు. కాగా వీరి విడాకులపై వార్తలు రావడం ఇదేమి తొలిసారి కాదు. గతంలో చాలా సార్లు వారిద్దరూ విడిపోతున్నారని వార్తలు వచ్చాయి. కానీ వాటిని చాహల్-ధనశ్రీ తీవ్రంగా ఖండించారు. కానీ ఈసారి మాత్రం వారిద్దరూ విడిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇస్తున్నారు.

# అనిసిమోవా అదరహో

### ఖతర్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన అమెరికా స్టార్

ఎనిమిదేళ్ల క్రితం మహిళల టెన్నిస్‌లో భవిష్యత్ తారగా గుర్తింపు తెచ్చుకున్న అమెరికా ప్లేయర్ అమండా అనిసిమోవా ఎట్టకేలకు తన కెరీర్‌లోనే గొప్ప విజయాన్ని అందుకుంది. గ్రాండ్‌స్లామ్ తర్వాత రెండో అత్యున్నత శ్రేణి అయిన మహిళల



టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) 1000 సిరీస్ టోర్నీలో ఆమె మొదటిసారి విజేతగా అవతరించింది. ఖతర్ ఓపెన్‌లో 23 ఏళ్ల అనిసిమోవా చాంపియన్‌గా నిలిచింది.

దోహాలో జరిగిన సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 41వ ర్యాంకర్ అనిసిమోవా 6%-4, 6-%3తో 2017 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ ఎలెనా ఒస్టాపెంకో (లాత్వియా)పై గెలిచింది. అనిసిమోవాకు 5,97,000 డాలర్ల (రూ. 5 కోట్ల 17 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 1000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.




# 'భారత జట్టులో అతడు లేడు.. మీకు ఇదే మంచి ఛాన్స్'

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో బంగ్లాదేశ్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్టమైన టీమిండియాను ఢీకొట్టనుంది. ఫిబ్రవరి 20న దుబాయ్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఎలాగైనా భారత్‌ను ఓడించాలని బంగ్లా టైగర్స్ పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే దుబాయ్‌కు చేరుకున్న బంగ్లా జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. బంగ్లా క్రికెట్ జట్టు ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది.**

ఈ టోర్నీకి ముందు వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను బంగ్లాదేశ్ క్లీన్ స్వీప్ చేసింది. అదేజోరును ఈ మినీ వరల్డ్‌కప్‌లోనూ కనబరచాలని బంగ్లా జట్టు భావిస్తోంది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ గాయం నుంచి కోలుకుని తిరిగి రావడం బంగ్లాకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బంగ్లాదేశ్ మాజీ ఓపెనర్ ఇమ్రాల్ కైస్ తమ జట్టుకు పలు సూచనలు చేశాడు. భారత జట్టులో బుమ్రాలేని లోటును బంగ్లా సొమ్ముచేసుకోవాలని కైస్ అభిప్రాయపడ్డాడు.

"భారత్ బలమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌ను కలిగి ఉంది. టీమిండియాను ఓడించడం అంత సులువు కాదు. అయితే జట్టులో జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం మా జట్టుకు కలిసొచ్చే అంశం. బుమ్రా గత రెండేళ్లలో భారత జట్టుకు ఎటువంటి విజయాలను అందించాడో మనకు మనందరికీ తెలిసిందే.

అతడి గైర్హాజరును బంగ్లాదేశ్ సద్వినియోగం చేసుకోవాలి. బుమ్రా లేనప్పటికి మహ్మద్ షమీ వంటి స్పీడ్ స్టార్ జట్టులోకి వచ్చాడు. అయితే అతడు ప్రస్తుతం ఫిట్‌నెస్‌తో కొంత ఇబ్బంది పడుతున్నాడు. కానీ అతడు తన రిథమ్‌ను తిరిగి పొందితే, బంగ్లాదేశ్‌కు పెనుముప్పులా మారుతాడని" పీటీఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కైస్ పేర్కొన్నాడు.

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025కి బంగ్లాదేశ్ జట్టు ... నజ్ముల్ హొసేన్ శాంటో (కెప్టెన్), సౌమ్య సర్కార్, తాంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, ఎండీ మహమూద్ ఉల్లా, జాకర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, రిషాద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, పర్వేజ్ హుసేన్ ఎమాన్, నాసుమ్ అహ్మద్, తాంజిమ్ హసన్ సకీబ్, నహీద్ రాణా.



# చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా స్టార్ దూరం!?

టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ గాయపడ్డాడు. ప్రాక్టీస్ సెషన్‌లో భాగంగా హార్దిక్ పాండ్యా షాట్ కారణంగా అతడి మెకాలికి గాయమైంది. దీంతో పంత్ నొప్పితో విలవిల్లాడగా ఫిజియో వచ్చి అతడిని పరీక్షించాడు. ఈ నేపథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్‌కు ఈ వికెట్ కీపర్ బ్యాటర్ దూరం కానున్నాడనే వార్తలు ఊపందుకున్నాయి.

అయితే, పంత్ పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉన్నట్లు సమాచారం. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన భారత జట్టులో పంత్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. వికెట్ కీపర్ల కోటాలో కేఎల్ రాహుల్‌తో పాటు ఈ లెఫ్టాండర్ బ్యాటర్ కూడా ఉన్నాడు. ఇదిలా ఉంటే.. ఈ మెగా టోర్నీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తుండగా.. టీమిండియా మాత్రం తటస్థ వేదికైన దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడనుంది.



ఎడమ మోకాలికి బలంగా తాకిన బంతి

ఈ నేపథ్యంలో ఇప్పటికే అక్కడికి చేరుకున్న రోహిత్ సేన ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఇందులో భాగంగా.. ఆదివారం తొలి సెషన్ జరుగగా.. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఈ క్రమంలో అతడు బలంగా బాదిన బంతి పంత్ ఎడమ మోకాలికి తగిలింది. దీంతో ఒక్కసారిగా కిందపడిపోయిన ఈ యువ ఆటగాడు నొప్పితో విలవిల్లాడాడు.

ఇంతలో అక్కడికి చేరుకున్న ఫిజియో కమలేశ్ జైన్ పంత్‌ను పరీక్షించాడు. హార్దిక్ పాండ్యా సైతం పంత్ దగ్గరకు వచ్చి అతడి పరిస్థితి ఎలా ఉందో అడిగితెలుసుకున్నాడు. అయితే, కాసేపటి తర్వాత ఈ వికెట్ కీపర్ సాధారణ స్థితికి చేరుకున్నాడు. తొలి దఫాలో బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లు నిష్క్రమించిన తర్వాత తాను కూడా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. దీనిని బట్టి పంత్ గాయం అంత తీవ్రమైనదని కాదని తేలిపోయింది. కాగా 27 ఏళ్ల రిషభ్ పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ జట్టుకు ఎంపికయ్యాడు. అంతకంటే ముందు ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ జట్టులోనూ అతడికి స్థానం ఉన్నా.. ప్లేయింగ్ ఎలెవన్‌లో మాత్రం చోటు దక్కలేదు. సీనియర్ కేఎల్ రాహుల్‌కు ప్రాధాన్యం ఇచ్చిన నాయకత్వ బృందం.. మూడు వన్డేల్లోనూ అతడినే ఆడించింది.

## పంత్ బెంచ్‌కే పరిమితం!

ఫలితంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 తుదిజట్టులోనూ పంత్‌కు అవకాశం రాదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. అంతేకాదు.. కేఎల్ రాహుల్‌కు వన్డేల్లో ఉన్న రికార్డు దృష్ట్యా అతడినే ఈ ఐసీసీ టోర్నీ ఆసాంతం ఆడించే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో పంత్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి. కాగా కేఎల్ రాహుల్ చివరగా ఐసీసీస వన్డే వరల్డ్‌కప్-2023లో 500 పరుగులు సాధించాడు. అందుకే ఈ మెగా టోర్నీలోనూ అతడికే వికెట్ కీపర్‌గా మొదటి ప్రాధాన్యం దక్కనుంది.

ఇదిలా ఉంటే.. చాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్-'ఎ' నుంచి భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-'బి' నుంచి ఆస్ట్రేలియా, అఫ్గనిస్తాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. కాగా ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ఈ ఐసీసీ ఈవెంట్ ఆరంభం కానుంది. ఇక టీమిండియా ఫిబ్రవరి 20న దుబాయ్‌లో తమ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

# భారత హాకీ జట్లకు మిశ్రమ ఫలితాలు

భువనేశ్వర్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ హాకీ లీగ్‌లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌ల్లో భారత జట్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముందుగా భారత మహిళల జట్టు 'షూటౌట్'లో 1%-%2తో ఇంగ్లండ్ జట్టు చేతిలో ఓడిపోగా... అనంతరం భారత పురుషుల జట్టు 2%-%0 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టుపై విజయం సాధించింది. భారత జట్టు తరఫున మన్‌దీప్ సింగ్ (32వ నిమిషంలో), దిల్‌ప్రీత్ సింగ్ (39వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు.

**ఇంగ్లండ్%-%భారత్ మహిళల జట్ల మధ్య మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిశాక రెండు జట్లు 2%-%2తో సమంగా నిలిచాయి. భారత్ తరఫున నవ్‌నీత్ కౌర్ (53వ నిమిషంలో), రుతుజా (57వ నిమిషంలో)... ఇంగ్లండ్ తరఫున పెయిజ్ గిలోట్ (40వ నిమిషంలో), టెసా హొవార్డ్ (56వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. విజేతను నిర్ణయించేందుకు 'షూటౌట్' నిర్వహించారు.**

తొలి ఐదు షాట్‌లు ముగిశాక రెండు జట్లు 1%-%1తో సమంగా నిలిచాయి. ఆ తర్వాత ఆరో షాట్‌లో రెండు జట్ల క్రీడాకారిణులు విఫలమయ్యారు. ఏడో షాట్‌లో భారత ప్లేయర్ లాల్‌రెమ్‌సియామి గురి తప్పగా... ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ హామిల్టన్ బంతిని లక్ష్యానికి చేర్చడంతో భారత్‌కు ఓటమి ఖరారైంది.

